నేనుమీరు లేనట్టిచోటునను । లేని నేనుమీరలుబుట్టి । నేనుమీరువ్యవహరించినిజమగు దానిజూడ నిల్వముపుట్టి ॥ ౨ ॥పిండబ్రహ్మాండంబుల నేయూ । రెండు నేనుమీరయ్యెండీ పిండబ్రహ్మాండంబులవిడచి మనముండరాదు భీతియ్యెండీ ॥ 3 ॥ మెరుకమరుపులను మెరిగేమెరు కేహరిహరాదులని మెరుగవలెన్ । హరిహరాది యీయఖిలముళక్యని యరుగువారిచే యరుగవలెన్ ॥ ౪ ॥ జ్ఞానాజ్ఞానము విజ్ఞానానివె గానజ్ఞానమేస్వప్నమయూ । జ్ఞానాజ్ఞానాతీతంబునుగని జ్ఞానమేగుటే మేలుకయూ ॥ ౫ ॥ నాలుగు మేనులునాలుగవస్థలు । నాలుగైనఅభిమానములూ । యీలామనకివి లేనిచోటుగని చాలింతమునునాజ్ఞాలుగులూ ॥ ౬ ॥ తోలుచదువులుపలుకులవంటివియని । తెలియజెప్పె సాధుజనకుమారి।పలుకు లేనియీబట్టబయలుగని పలుకకుంటె ముట్టెదముదరీ॥ ౭॥ మనకు మొదలుతెలిదంద్రుల నేయూ । మాటబలుకరాదెన్నటికీ । మనకుమనమె మొదలని చెప్పితియీమాట చుల్కగాదెన్నటికీ ॥ ౮ ॥చదివినగర్వముచాలించకయూ । చదువని అర్థముద్వారకదయూ। చదివిచదివి చాలించినవారలసన్నిధి కేగినదారుకునయూ ॥ ౯ ॥ వేదశాస్త్రములుగాపే మాటలువినరాదనితలపోయకుడీ । వేదశాస్త్రసారాతీతము యీవృత్తాంతముకడద్రోయకుడీ ॥ ౧౦ ॥ దేహిదేహములుగలశిన దొక్కటెదేహము దేనికవస్థకలా । దేహిదేహములు లేనిపట్టుగని । దేహము లేదని లేదుకలా ॥ ౧౧ ॥ అంబరముఖభూతముల హమికమియారిటెనంటని నెళవుగనీ । అంబరముఖ భూతములహమికమునంటకుండుటెమనకుపనీ ॥ ౧౨ ॥ కర్మజ్ఞానములకుజిక్కని చోక్కపువ

స్తువయిది గనరయ్య । కర్మజ్ఞానములనుబట్టనికే కానికార్యమిది వినరయ్యా ॥ ౧౩ ॥
భాగవతుల కృష్ణభూసురునిచే బాగుగయీమర్మము దెలిశీ । యోగజాలమాంబికతా
మృతయని యీబ్రహ్మాండములోగలశీ ॥ ౧౪ ॥

(శ్రీమదాంధ్రభాగవతము సప్తమస్కంధము)

క॥ తెండ్లపుస్తకంబుల । నిండాచార్యసకుమరల నేకతమునకున్
రంగవిశేషము జెప్పెద । బాండ్లనివారుకర్మపుంజముపాలై ॥

* తత్త్వము *

పల్లవి

శాలలందరిగూర్చి । కోలాటమునమంచి । యాలలను పాడింతువినరోయి
యొకజోలినేపాడింతువినరోయి ॥

అనుపల్లవి

మూలములేని తేనాలి చంద్రయ్య గురునివాలాయమగు బోధవినరోయి
చాలవినకున్న వారలటుజనరోయి ॥

చరణములు

వోమాయనరులార యేమాయలోబడక । మీమాయవొదలింతువినరోయి । యెంతో ప్రేమాయెమీమీదగనరోయి । పామాయెత్రాడేమొనేమాయదెలిశితే । స్వామాయమనిలెస్సవినరోయి । చాలవినకున్న వారలటుజనరోయి ॥ శా ॥ భూతినామాల బెట్టి తికినిగ్రమొక్కేరు । పాతకముబాపుమనివిరోయి । అస్తిభాతిప్రియముల భ్రాంతివినరోయి మాతాపితామహుల్ మాయనైనదిజూచి । వ్రాతఫలమనుకొనునువినరోయి । చాలవినకున్న వారలటుజనరోయి ॥ శా ॥ అయ్యయ్యొయిది యేమిఅన్యాయమోగాని । దయ్యమని భ్రమసేసువినరోయి । తమకధైర్యమే యెదురగునుగనరోయి । కుయ్యుచుండెరుచితులయ్యమాటలునమ్మి । యెయ్యెడల చెడుదురనివినరోయి । చాలవినకున్న వారలటుజనరోయి । శా ॥ వచ్చినకలలోనపచ్చలపల్లకీల్ । మెచ్చదగుమంత్రులునువినరోయి । బహుమచ్చికలసుందరులగనరోయి । హెచ్చైనరథములును యేనుగలుగుర్రాలు వాచ్చెటిరాజులునువినరోయి । చాలవినకున్న వారలటుజనరోయి । శా । అంగ్గిలుదోడిగిపిరంగీలుగాల్చేటి శృంగారమగుబంట్లువినరోయి । యుద్ధరంగమునకేతెంచెగనరోయి । శృంగభంగంబాయె

చూపమేలుకువరాగ। యింగితంబిదిమీరువినరోయి।చాలవినకున్న వారలటుజనరోయి ॥ బా ॥ యొండమావులరీతి నుండునీబ్రహ్మాండ । నిండుగానుపమును వినరోయి మీరలుండినంతవరకేగనరోయి । వుండు రెండనిదెల్పవుండెనాయొనరైన వుండినదెపూర్ణంబువినరోయి।చాలవినకున్న వారలటుజనరోయి॥ బా॥ చన్నూరువంశాబ్ధినున్న మనయ్యదాసు । వున్న దేదనిఅడిగవినరోయి । తెన్నసున్న జేశటుజూపెగనరోయి । వున్న దేబయలనుచు । విన్నవించెనుయిట్లునిర్ణయము లేదనుచు వినరోయి । చాలవినకున్న వారలటుజనరోయి ॥ బాలలందరిగూర్చి । కోలాటమునమంచి ॥

(పరిపూర్ణసుధాకరము.)

క॥ పనిబూనిచెప్పినాడను । వినగనమనసున్న వారె విశ్వాసముతో
వినిగని శాశ్వితపదమును । ఘనముగమరిపొందరయ్య కడుశీఘ్రమునన్ ॥

* తత్త్వము *

నిర్వికారముబొంద నెవరివశమౌను । సర్వంబుబ్రహ్మమనె సాధులకుదక్కన్ ॥
వాసనాత్రయములనుబాశి యిహసుఖములనురోశి పరవస్తువనుచూచికలశీ ।
ఆశపాశంబులనుగోశి దేశికులకును । దాసులైయుండేటి ధన్యులకెకాకా ॥ ౧ ॥
అట్టిగురువాక్యములో గుట్టుదెలశియుమీరి । మట్టుగాఅఘములను గొట్టివేశీ ॥
బట్టబయలైనయా బ్రహ్మంబుమదిలోను । దిట్టముగనిలిపేటి ధీరులకెకాకా ॥ ౨ ॥
పరధనముపరసతుల భ్రమశిజోలికిబోక । సరసముగమనసుసుస్థిరముజేశీ
అరలేకశ్రీయుప్ప గురునిపదపద్మముల । గురినిల్పియుండేటి గుణులకేకాకా ॥ 3 ॥

* సానందోపాఖ్యానము *

సీ॥ సంసారనీరదజంఝూప్రభంజనం । బాశాచలేంద్రవజ్రాయుధంబు
పంచేంద్రియద్విపపంచాస్యశాబకం । బరివర్గనవకీలికాంబుదంబు
కలుషకుంఠూకభీకరదందశూకంబు । పటుదుఃఖవారాసిబాడబంబు
రాగానురక్తసారంగశార్దూలంబు । భేదాంధకారసూర్యోదయంబు
గీ॥ సచ్చిదానందమహిమాతిశయవిభూతి । మానితానూనహంసోక్తమార్గపూర్ణ
భావయోగప్రకాశ సంపత్ప్రదంబు । బదరికావనమత్యంతపావనంబు ॥

* కందార్థము *

3* ననుమిము నేగనిపుస్తక * మును జేశితిదిన్ని మీరు ముదమునవినుడం * చనుట యు మిము ననుమీరలు * గనుగొని వినుపించుమనుట కలయిట్టిమాట * బోధను మేల్క-గనలేదే చూచితే * ఘనులార యిటువంటి కలలో ముచ్చటలాడి * గొనుకొని మీరు మేలొ-ని మేల్కొల్పుడినన్ను * కలయిట్టిమాట * బోధను మేల్క- * గనలేదే చూచితే॥

క॥ మాటలేనట్టిబయలున * మాటగలిగెననుట వినుటమాయగదయ్యా *
మాటమాయై తెమ్మంనెను * మాటనుమాట్లాడి మనముమానుదమువలె ॥౨

—(శ్రీ శివరామదీక్షితీయ్యమను బృహద్వాసిష్ఠం)—

* శ్రీ రుక్మిణీకృష్ణసంవాదం *

కృష్ణస్వామి యొక్క జాగ్రితఇఘనంటిది। స్వామికంటె యెక్కువ అయింది శ్రీ రుక్మిణిఅనేఅమ్మవారు। ఆమెదె జాగ్రిత। యెక్కువ ఘట్టిది।

రుక్మిణి—॥ శ్రీకృష్ణస్వామి। సాందీపుని దగ్గేరకిపోయి వచ్చిన తర్వాత। యేమి విచారిస్తిరిఅని అడిగితె।

కృష్ణస్వామి॥ చెప్పకుండంగా।

రుక్మిణి —॥ సరేఅని సమాధానపడ్డది।

కృష్ణస్వామి॥ యీమెనాకంటె ఘట్టిదిఅని। నేనుమరిచిపొయ్యేనుఅని ఆస్వామి యీ మహావాక్యమైన। రహస్యంచెప్పినాడు "మూలంలేనియీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు" అనిఅన్నాడు।

రుక్మిణి—॥ అనంగానె కలలో శరీరం మేలుకొంటే। యేమైనావున్నాదేఅలాగే "మూలంలేని యీగుర్తెరిగేశరీరం యేమీ లేదు" అనిఅన్నాది।

కృష్ణస్వామి॥ అంటె। శాబాసు। అనినవ్వి। ఆహాయందు। భక్తిగలవారై వున్నాడు। మిగిలినవారు స్త్రీ లేకాని। భ్రాంతిరహితులుగారు। అని శాంతిచాతవున్నాడు

—∞—

శ్లో॥ మాతానాస్తి పితానాస్తి। నాస్తిబంధు సహోదరః
అర్థంనాస్తి గృహంనాస్తి। తస్మాజ్జాగ్రితజాగ్రితః॥

శ్లో॥ జన్మదుఃఖంజరాదుఃఖం। జాయాదుఃఖంపునఃపునః
సంసారసాగరందుఃఖం। తస్మాజ్జాగ్రతజాగ్రతః॥
శ్లో॥ కామక్రోధంచ లోభంచ। దేహేతిష్ఠతి తస్కరః
జ్ఞానరత్నాపహారేణ। తస్మాజ్జాగ్రతజాగ్రతః॥
శ్లో॥ ఆశయాబద్ధతేలోకే। కర్మణాబహుచింతయా
ఆయుక్షీణంనజానాతి। తస్మాజ్జాగ్రతజాగ్రతః॥

* కందార్థము *

(౪)* వారులువారులు నేను నేనని * యెరులను తన నెన్న డెరుగ కున్న బయలులో * నరుడెంచితననుతాగని * పరులనుగని తెన్ను నేను* పరులానియనుచూ* యెరిగేయెరుకే బయలుండగనుచూ * నిరతాముతానెందునిలువారుంపుటకూనై * విరచి స్త్రీదినెన్న రుకావినెనానిల్వదు నెను*పరులానియనుచూ *యెరిగేయెరుకె * బయలుండగనుచూ॥

క॥ సకలకార్యప్రయత్న * జనకమగువస్తువనుబట్టి నలచివైచుదం *
నొక్కసారివినినచదివిన * నికనింతకు యెక్కువైనవేబోధలయా॥ ॥ ౧౩ ॥

—(శ్రీ శివరామ దీక్షితీయ్యమను బృహద్వాసిష్ఠం)—

అచలబోధసిద్ధాంతం

—* సాందీపవాక్యాలు *—

సాందీపమహాఋషి శ్రీకృష్ణమూర్తికి బోధించినక్రమం.

౧ ॥ (శ్రీ) ॥ "ఆత్మైక్యాశరీరరహితః। యస్త్వాత్మాశరీరమితిశృతేః"॥
గురువాక్యముచాతనే। వినేది। అడిగేది। చెప్పేదిపాయను।
౨ యీశరీరరమందులేనిది। అడుగదు। వినదు। చెప్పదు।
౩ వంచనరహితమైనశిష్యుడు। వచ్చిఅడిగితేచూతాము।
౪ మంచివారు। యీశరీరమందులేక। అంతటచలింపకవుందురు।
౫ యీశరీరమందులేని। స్వరూపాంబరనిర్గుణంవుండును।
౬ జీవేశ్వరులకు। మూలంలేకపాయెను। అదేలంటే। మూలమాయతోట్టే.

పోయినది ।

౭ సార్వకాలంవాక్కుతీరేఆయను ।

౮ శూన్యమనేవాక్యము లేకపాయను ।

౯ స్వతఃసిద్ధమైఅచలమేనిలిచెను ।

౧౦ తానేతానుఅనే । అనుభవము లేకపాయను ।

౧౧ యీశరీరమందు । వున్నది లేకపోవుటమే । పరమశాంతి ।

౧౨ గురువాక్యముచాత । బ్రహ్మ భ్రాంతి లేకపాయను । త్రిపుటికి । మూలం లేక పాయను । కనక । అదేభ్రాంతిలేనిపరిపూర్ణము ।

౧౩ యీశరీరమందు । వున్నదనేభ్రాంతిపాయను ।

౧౪ తనకుతానే । అంతటావుండెను । ఆదిమధ్యాంతరహితంఆయను ।

౧౫ ప్రయత్నముచే శేదిపాయను ।

౧౬ గురుస్వామిమహత్తు యేమని చెప్పవలెను । శఖ్యముగాదు । దీనికిబదులు లేదు ।

౧౭ అక్కడజ్ఞప్తిఅంటివారెవరుక లేదు । అజ్ఞానానికిమూలం లేకపాయను ।

౧౮ అందుకేయెరుకమరుపులు లేనిది । యీశరీరమందు లేక నేవుండెను ।

౧౯ యీలాగున జెప్పినవారికంటెఅధికులు లేరు ।

౨౦ యీశరీరమందు లేక వున్నవారికంటెఅధికులు లేరు । యిదేపరమరహస్యం ।

౨౧ వున్నదిఅనేది లేదనేది లేకపాయను ।

౨౨ అప్పుడువున్నదేవుండే సార్వకాలంవాక్కుతీరే ।

౨౩ దేవతాభ్రాంతితో ఉదయ్యం విడిచిపాయ । గురువాక్యంయిషువంటిది ।

౨౪ వున్నదంటివారెవరుక యెరుగడు । లేదంటివారెవరుక లేదు

౨౫ యీశరీరమందు లేకవున్నది మాటలాడదు । చూచుటం యేలాగువుండీని । వినకరి యెవ్వరికి

౨౬ గురువాక్యంచాత యీశరీరమందువున్నదిపాయ । లేనిది లేకపాయ ।

౨౭ వున్నదియెన్నటికిచెలించదు । రాదుపోదు ।

౨౮ యిషువంటిది శరీరమందువున్న వారికంటే వేరే । అదేఅది । అందుకే క్రియా శూన్యుడు ।

౨౯ కర్మానకుమూలంలేదు గనక సార్వకాలం క్రియాశూన్యమే ।

౩౦ అవస్థలకుమూలంలేదు గనక సార్వకాలంవొక్కటీరే ।

౩౧ జగద్వ్యాపకముజగత్తుతోటేపాయ ।

౩౨ వ్యాప్యవ్యాపకానకు వేరేవున్నాడు ।

౩౩ యీశరీరమందులేక అంతటా వుండును । అదే ప్రకాశరహితం ।

౩౪ బ్రహ్మవిష్ణుమహేశ్వరులకుమూలంలేకపాయ ।

౩౫ అత్యంతవిలక్షణమేవున్నది । విలక్షణం సూర్యునియందు చీకటిలేనట్టే ।

౩౬ శరీరముందులేని నిజమందు సార్వకాలం లేకపాయె ।

౩౭ విద్యావిద్యలకువున్నది మూలంగాక వున్నదానియందు నిప్పుకుచదలుతగిలినట్టు విమర్శరూపిశీలంగాన విద్యతగిలివున్నది ।

౩౮ అదిస్వతఃసిద్ధమై తనకుతానేవున్నది ।

౩౯ అక్షర పర బ్రహ్మముకంటె వేరేనిజస్వరూపం । అందుకే యీ శరీరమందు లేకవున్నది ।

౪౦ అహంబ్రహ్మముఅనే అనుభవములేనిదే నిజస్వరూపం ।

౪౧ యీ శరీరమందు వున్నది లేకవున్నది గనక గురువాక్యం చాత కల్పనా రహితం ఆయె

౪౨ అనుభవములేనిదే అనుభవము ।

౪౩ సార్వకాలంవొక్కటీరే కనక । అహం బ్రహ్మస్మి అనే అనుభవములేకుంటే । యీశరీరమందు లేకున్నట్టే వుండును ।

౪౪ వున్నది కార్యముగాదు కారణముగాదు ।

౪౫ యీ శరీరమందులేకవున్నది గనక యీ శరీరమందువున్న సాక్షిణి మాయా రహితము అయినది ।

౪౬ అచలమనేపరిపూర్ణం । యీ శరీరమందు లేని దానిజాడాధ్యానంయున్నటికీలేదు ।

౪౭ సకల చింతలుగలదిపాయ ।

౪౮ పరబ్రహ్మలేక నేకావలెను ।

౪౯ యీశరీరముందువున్నది లేక నేవున్నదిగనుక । అహంబ్రహ్మఅనేఅనుభవమేనూ

లమాయఅనే చైతన్యంఅనియెరిగేది।

౫౦ సర్వాన్నిన్ని గుర్తెరుగనిది గనక అదే పరిపూర్ణం।

౫౧ చైతన్యం దానికంటె మాయవేరేలేదు గనక అదే సర్వానకు అధిష్ఠానం సర్వానకు అదేకారణ కార్యములున్ను।

౫౨ యీ శరీరమందు వున్నది లేకవున్నది।

౫౩ ప్రకృతి పురుషరహితము అయినది గనక అంతటావున్నది।

౫౪ యీ శరీరమందు యెన్నడూ లేదు।

౫౫ పూర్ణచైతన్యమే మూలమాయఅనిగుర్తెరిగేది। చైతన్యంవున్నదని భ్రాంతి వివర్తనం। వున్నదానికంటె వేరుగావున్నట్టు తోస్తుందిగనక పరబ్రహ్మమేవివర్తనము

౫౬ యీ శరీరమందు వికారాలు లేవుగనక మూలమాయ వున్నట్టుతోచితె వున్నదానియందుదానికేతోచును।

౫౭ మూలమాయాతీతం శూన్యం చేశినవారు సాందీపులని అనుకోవలెను లేకపాయనావారిశిష్యుడుకృష్ణుడనే భగవానులేమొఅనుకోవలె వారేగురున్ను। వారేశిష్యులు। రాముడు శిష్యుడు కాడు వసిష్ఠు గురువు కాడు కోటి విధాల విచారించినా వారిద్దరు సమానులు కారు।

౫౮ బ్రహ్మైవ వివర్తనము।

౫౯ యీ శరీరమందు లేక వున్నదానికి సంకోచము లేదు వికాసము లేదు॥

౬౦ బ్రహ్మమనే తమస్సు తోచెను।

౬౧ వున్నదానికితోచేదే లేదువున్న దానికి సమానమైనది లేదు।

౬౨ యీ శరీరమందు లేకవున్నదిగనక। బ్రహ్మములన్న మాయ అన్న ప్రకృతిఅన్న అవిద్యఅన్న। అజ్ఞానమన్న వాక్యాలే।

౬౩ మూడుగుణములకు మూలంయున్నటికి లేదు।

౬౪ యీ శరీరమందు లేకవున్నది సగుణముకాదు నిర్గుణముకాదు। అదేఅది।

౬౫ ప్రకృతి పురుషునికి వేరు యున్నటికి కాదు। సగుణమే నిర్గుణము నిర్గుణమే సగుణము।

౬౬ గుర్తెరిగేదిమహామాయ। అదేఅజ్ఞానత్రయమనిగుర్తెరుగుమా। అదేస్వరూపసం

ధానం। అహంబ్రహ్మాస్మిఅనేపరబ్రహ్మానుభవము। అదేమహామాయ॥

౬౭ నిజమందులేక నేత్రో చేదివివర్తనం।అది యేలాగువున్నదంటేను। సూర్యునియందు చీకటివున్నట్టు। వుక్కుస్తంభాన్ని పురుగుతొల్చినట్టు తోలుస్తుంది। నిప్పుకుచెదలుతగిలినట్టుతగిలింది॥

౬౮ యింతేకాని యీ శరీరమందులేక వున్నదానికి।వొక్కటైనావికారం లేదు। జన్మకర్మాలులేవుగనక అది సాందీపునికే యెరుక। తరువాత కృష్ణస్వామికేకానిమరివొకరువున్నారనితోచదు।

౬౯ అదేఅంటె జ్ఞానవైరాగ్యాలు భ్రాంతితోనెవున్నట్టుతోస్తుంది॥

౭౦ అహం బ్రహ్మాస్మిఅనే అనుభవము నిశ్చయమాయెను।

౭౧ బుద్ధిమంతులయినవారు అదే మూలమాయఅని యెరుగవలెను।

౭౨ బ్రహ్మభ్రాంతి యంతపర్యంతరమువుండునో అంతపర్యంతరము మాయారహితముకాదు।

౭౩ దీనిమహిమ చెప్పశఖ్యముకాదు।

౭౪ లేనిదిఒక్కటి వున్నది సంఖ్యకురాదు। గనక ఆపరబ్రహ్మ వున్నట్టుతోచదు।

౭౫ గురువాక్యముచాత తొలుగును॥

౭౬ వున్నదానియందు యీగుర్తెరిగే చైతన్యములేక వుంన్నట్టువుండి బ్రహ్మదిదేవతలువున్నారని తనవంటివారితో చెప్పుకుంటూ వుండును।

౭౭ గురువుగలిగితె శూర్యునియందు చీకటిలేనట్టే యెన్నటికి లేకపోవును। లేకనేవున్నట్టు వుండును।

౭౮ వున్నది పుట్టని చావనిదిగనక। వుత్పత్తికిమూలం। యెన్నడు లేదు।

౭౯ గురుకృపగలిగినదాక సృష్టిభ్రాంతితప్పదు।

౮౦ అషుతర్వాత నిర్ణయమే లేదు। రెండోదిలేదుగనక। "బోధోహింభయహేతుః"। అనివున్నదిగనక "ద్వితీయాద్వైభయంభవత్" అని శృతి వున్నదిగనక అభేదమే భేదమని అనుకోండి।

౮౧ బ్రహ్మమేమాయ। అహంకారస్వరూపముగనుక అదిగాక జగద్విలక్షణమైనసాక్షిణి మాయామయమే విశ్వం। బ్రహ్మమేజగత్తు। జగత్తేబ్రహ్మం।

౮౨ అందరు యీ గుర్తెరిగే చైతన్య స్వరూపులే । అందుకే ఆత్మ।

౮౩ అందుకే గురువాక్యము లేక బ్రహ్మభ్రాంతిపోదు । గురువాక్యము గలిగితే అప్పుడే బ్రహ్మ భ్రాంతితోగూడా జగద్భ్రాంతి సార్వకాలం లేకపోవును । అందుకే గురు వాక్యముకంటె అధికం లేదు అష్టుతరువాత వున్న దేవున్న దిసార్వకాలము వాక్య తీరే

౮౪ యీ శరీరమందు వున్నది లేకవున్నది । గనక నిజస్వరూపము ।

౮౫ యీ గుర్తెరిగే చైతన్యము పుట్టకమున్నే స్వతఃసిద్ధమై చలించక పరిపూర్ణంగా వున్నది ।

౮౬ గురువాక్యంచేత సకలసంశయరహితము తనకుతానే అవు

౮౭ అది వారి శిష్యులకే కాని మరివారికి వారి ప్రభావము తెలియదు ।

౮౮ చైతన్యమే రెండు సగుణ నిర్గుణములు । నిర్గుణమనే చైతన్యమనే మాయోపాధి।

౮౯ గుర్తెరిగే మాయోపాధి లేనిది శుద్ధమనే నిర్ణయము శుద్ధముకంటే అధికము లేదు ।

౯౦ చైతన్యమనే మాయకే శబలమని ప్రాజ్ఞ ।

౯౧ యీ గుర్తెరిగే చైతన్యమే సగుణ బ్రహ్మ । నిర్గుణబ్రహ్మమున్ను

౯౨ యిరువై అయినదోది । పరమాత్మ అదే పరమపురుషుడు ।

౯౩ పురుషుడు ప్రకృతితోటే పాయు గనక యీ శరీరమందువున్నది లేకపోతె వున్నది సర్వత్రా వున్నది ।

౯౪ యీ శరీర మందు యెన్నడు లేదు ।

౯౫ వ్యాప్యవ్యాపకముకంటే । వేరేగనక అనుభవము లేకనే స్వతఃసిద్ధమైయుండును అదేలంటే । "యస్మాత్క్షరమతీతోఽహ మక్షరాదపిచోత్తమః ।" అని భగవద్వాక్యం వున్నది గనక అక్షరబ్రహ్మముకంటే । వేరే అని సిద్ధాంతము ।

౯౬ యింతే కాదు । క్షేత్రజ్ఞాఖ్యాత్మనః । అక్షరాదపిచోత్తమః ।" మూలప్రకృతికంటే వేరే నిజస్వరూపము

౯౭ ప్రకాశ లేని ప్రకాశ నిజానకు స్వభావము ।

౯౮ ఆ పరబ్రహ్మము నిజమునకెనే అత్యంతగురు సాంప్రదాయరహితులకుతోచును।

౯౯ ఆనిజం శబ్దాతీతమైయున్న దానికి యేమీతోచదు ।

౧౦౦ యీ శరీరమందు వున్నది లెకవున్నది గనక ప్రవృత్తికిమూలం లేదు । నివృత్తికి

మూలం లేదు।

౧౦౧ గురుసామర్థ్యముచాత వున్న దానికి సామర్థ్యము లేదు। అదేలదిగనక। ముగ్గురికి మూలం లేదు।

౧౦౨ యొరుకే పరమేశ్వరుడు। యొరుకే మహాతత్వం। దానికి మూలంశూన్యం। అవతారాలకు మూలంశూన్యం। యొరుకే అవ్యాకృతము। అందుకేజ్ఞానసామర్థ్యం యొరుకకే।

౧౦౩ యిచ్ఛాశక్తిక్రియాశక్తికద్దు।

౧౦౪ ప్రపంచములో యొరుకకన్న అధికమైనది లేదు।

౧౦౫ జ్ఞానానికేసకలసామర్థ్యాలుగలవు। దానిచాతనేవెర్రివాణ్ణి చేశే।

౧౦౬ గురుకృపచాతగాని ఆవెర్రితిరగదు।

౧౦౭ సాందీపునివంటి గురువుకావలె। కృష్ణస్వామివంటి శిష్యుడు దొరికితే ఆవెర్రి రుగుతుంది।

౧౦౮ యొరుకకే త్రిపుటిఅనె సాజ్ఞ।

౧౦౯ సకల సంకల్పాలు యొరుకకే।

౧౧౦ గురుకృపచాత మూలమాయ సార్వకాలం లేకపోవును।

౧౧౧ యొరుకలోనే సర్వముకోచును।

౧౧౨ అవస్థలకు మూలంయొరుకే।

౧౧౩ సర్వంజ్ఞప్తిఅనేమాయ అనిదృఢము।

౧౧౪ సూర్యునియందుచీకటిలెన్నట్టునిజముందువాక్కు-టిఅనేదిరెండుఅనేదియెన్నడు లేదు।

౧౧౫ మరియేమివున్నదంటే అహంబ్రహ్మాస్మిఅనేమూలమాయ క్షేత్రజ్ఞ స్వరూపమనేమూలమాయ గనుక యిరువైఅయిదోతత్వమనేఆత్మ యీఆత్మనేపరబ్రహ్మ స్వరూపము అన్నారు।

౧౧౬ "అయమాత్మాబ్రహ్మ" అనేశ్రుతి వున్నదిగనుక। "పంచవిగంశఆత్మాభవతి" అనేశ్రుతి వుండనేవున్నాది।

౧౧౭ యిరువైఅయిదోవాడుజీవుడున్ను।యీశ్వరుడే జీవుడు జీవుడనేక్షేత్రజ్ఞజీవాత్మ జీవాత్మేఅక్షరపరబ్రహ్మము।

సాక్షి

౧౧౮ యీఅక్షరపరబ్రహ్మమును యీశరీరమందు లెకుండ యెవ్వరుచేతురో వారే సాందీపులు । యీశరీరమందు లేక అంతటయివ్వరు వున్నారో వారే అక్షరపరబ్రహ్మముకంటే అతీతులు ।

౧౧౯ వారికిపరబ్రహ్మము వున్నదనే భ్రాంతి యెన్నడు లేదు ।

౧౨౦ యీశరీరమందు వున్నది లెక వున్నారు గనక సార్వకాలంవొక్కతీరే పుట్టలేదు। చావలేదు । వొక్కటైనావికారం లేక సార్వకాలంవొక్కతీరుగానేవున్నారు ।

౧౨౧ అదియేలాగంటే। వున్నది దేహాకారంయెన్నటికికాదు।గనకవున్నదివున్న టేవున్నది।

౧౨౨ యీశరీరం లేదుగనక ।యీశరీరమందు యెన్నడు లేదు ।

౧౨౩ స్వతఃసిద్ధమైన పరిపూర్ణమునందులో ప్రవేశిస్తుంది ।యెక్కడికిపోవును। మరల యెక్కడికివస్తుంది ।

౧౨౪ గురువాక్యంచాత యీశరీరమందువున్న దాన్ని సార్వకాలం లేకుండ చేశేది గనక వొక్కటైనా । భ్రాంతి లేకపాయె యింతకంటే అధికం లేదు ।

౧౨౫ యీ గుర్తెరిగే మూల మాయ యేలాగువున్నదంటే । సూర్యునియందు చీకటి వున్నదన్నట్టువుండి వుక్కుస్తంభాన్ని పురుగు తొలచినట్టు । తొలుస్తూ నిప్పుకు చెదలుతగిలినట్టు పట్టివున్నది ।

౧౨౬ యిటువంటిదానిని లేకుండాచేతామని ప్రయత్నమే వున్న దానికి విఘ్నం ।

౧౨౭ యేలాగైనాకాని గురువులేక నివారణము కాదు ।

౧౨౮ అందుకే శ్రీకృష్ణస్వామి సాందీపుని వద్దికిపోయితే దృష్టాంతరాలు చెప్పంగానే యీ శరీరమందు లేకసర్వత్రా మరల వున్న వాడైకట్టెల మోపులు మోశినాడు

౧౨౯ ఆలాగే బలరాముడు । కుచేలుడు వసిష్టాదులకంటేపెద్దలు । బ్రాహ్మలు గనక। సదాచార సంపన్నులు గనక । వారికి తల్లీదండ్రిలేక దేవతాభ్రాంతిలేక ।అగ్రివర్ణ సంబంధము లేక వున్నారు ।

౧౩౦ గనక కలవారిని దానిచాతనే వెర్రిచేశే । గురుకృపచాతగాని ఆవెర్రి తిరగదు

౧౩౧ కృష్ణస్వామివారిని వివరిస్తే స్వామిఅనుకున్నాడు గనక సాందీపునికంటేయెవ్వరు అధికులు లెరు । స్వామి యేలాగు వున్నాడో । ఆలాగ కనుక్కున్నాడు । గనక తమరూ ఆలాగే వున్నారు । యిద్దరికి ప్రపంచంవున్నదని యెరుక లేదు । లేదని

మొరుక లేదు। దాని స్పర్శ లేదు।

౧౩౨ యీ శరీర మందువున్నది లేక వున్నారు గనక లేనిది లేక వున్నారు।

౧౩౩ ఆలాగే యెవ్వరికిసూచనఅయితే వారల్లా అషువంటివారే।

౧౩౪ భావాభావవివర్జితమనివున్నది। గనక। అందుకేయిరువై యేరోవాడు యేలా

గువున్నాడో ఆలాగేవున్నాడు। సాక్షిణి మాయసార్వకాలం లేకవున్నవాడు।

౧౩౫ వారికి యిరువై అయిదోవాడు। సూర్యునియందు చీకటిలేనట్టే సార్వకాలం లేక

వున్నారు। వారికివుక్కు స్తంభాన్నితొలిచేటందుకు పురుగుకు శఖ్యంకాదు। ఆ

లాగేయీమూలమాయకు వారిని చెలింపచేశేటందుకు శఖ్యంకాదు। నిప్పుకు

చెదలుబట్టేటందుకు యేలాగు శఖ్యంకాదో। ఆలాగేవారిని చెడగొట్టేటం

దుకుశఖ్యంకాదు।

౧౩౬ వున్నదివున్నట్టేవున్నది గనక అది వ్యాపకంకాదు। వ్యాప్యంకాదు గనక అది

కారణముకాదు। కార్యముకాదు గనక యీశరీరమందు యెన్నటికిలేదు। ఆది

మధ్యాంతశూన్యం గనక నిజభక్తులకు బంధమోక్షరహితం చేసును।

౧౩౭ నిజవస్తువు నిత్యనిర్గుణ నిరాకారం।

౧౩౮ జ్ఞానంలేదు గనక వ్యవహారానికి మూలంలేకపాయను।

౧౩౯ వ్యవహారము లేనిది నిజస్వరూపం।

౧౪౦ మునిగినవానిని తీసి బైట వెయ్యవలెను।

౧౪౧ మేలుకొన్నవాడు నిద్రబోయినవానిని లేపవలెను।

౧౪౨ గురువాక్యంచాతభ్రాంతిలేనివారికి। నిద్ర లేదు। జాగ్రతలేదు। స్వప్నంలేదు।

బ్రహ్మానుభవంలేదు। సార్వకాలం వొక్కతీరే। కనక శరీరమందు వున్నదిలేకవు

న్నాది గనక సార్వకాలం పరిణామవికారంలేకవున్నాది।

౧౪౩ వున్నది దేహాకారంయెన్నటికి కాదు।

౧౪౪ యీశరీరమందు సూర్యునియందు చీకటిలేనట్టేజ్ఞానం యిందు లేదు అదిలేకుంటే

నే శుద్ధసంజ్ఞ।

౧౪౫ మహా అద్వైతమే శుద్ధంఅనిపించుకుంచుంది।

౧౪౬ యీగుర్తెరిగే చైతన్యమే హంకారం।

౧౪౭ యిది లేకుంటే నిరహంకారం।

౧౪౮ యీశరీరమందు వున్నది లేదు గనక దృష్టాంతం లేదు।

౧౪౯ వాక్షిలేని వాక్షి గనక।వున్నది యెరుగదు। అందుకే యెరుకతానుగాదు।

౧౫౦ ఆయెరుక సూర్యునియందు చీకటివున్నట్టు వున్నది। యెరుకే అంతఃకరణ।

౧౫౧ గనక అభేదజ్ఞానం లేనిదేశుద్ధం।

౧౫౨ యెరుకేలింగ శరీరం।

౧౫౩ యీదేహమువల్లను యెరుకపుట్టెను।

౧౫౪ "సత్త్వాత్సంజాయతేజ్ఞానం" అనివున్నది। గనక।

౧౫౫ గురుకృపచాత సూర్యునియందు చీకటిపోయినట్టు లేకపోవును।అషుతరువాతవా క్షైనావికారంలేకపోవును।

౧౫౬ అవస్థలకు మూలం యెన్నడూ లేదు।

౧౫౭ గురువాక్యంచాత సర్వాన్ని తీసుకోపాయి।

౧౫౮ గనక। యెరుకే స్వస్వరూపానుసంధానం।అదే మహాకారణదేహం। సర్వాన్ని గుర్తెరిగేయెరుకేతుర్యావస్థ।

౧౫౯ నేను యెరుకగాను।

౧౬౦ వికారంలేని దేహమందు। లేనిది సర్వత్రావున్నది।

౧౬౧ వున్నదానికి అభిమానంలేదు। వున్నదానికి స్థానంలేదు। ప్రమాణములేదు।

౧౬౨ యీశరీరమందు వున్నదిలేదు గనక। గుణాలులేనిదివున్నది।

౧౬౩ యెరుకకంటే విశేషంలేదు।

౧౬౪ వాక్షైనా వాసనలేనిది పరమానందం।

౧౬౫ గురువాక్యంచాత వాసనాక్షయము ఆయెను। గురువాక్యం అషువంటిది।

౧౬౬ వున్నదానికి వాక్షైనాఅవస్థలేదు। సుఖ దుఃఖరహితముఆయె। గనక।

౧౬౭ ప్రత్యగాత్మఅనే యెరుకే అభిమాని।

౧౬౮ మహామాయఅనే క్షేత్రజ్ఞస్వరూపము।సూర్యునియందు చీకటిలేనట్టు।

౧౬౯ యీశరీరమందు।ఆత్మజ్ఞానముయెన్నడులేదో।వున్నదానియందు।బ్రహ్మంఅనే మాటలేదు।

౧౮ శక్తిద్వయనిరాసకంబైన శుద్ధనిర్గుణతత్వ కందాభాస నేక సదృష్టాంత ప్రకాశిక

౧౭౦ యొకటి యెప్పుడు లేకపోయితే। అప్పుడే నామరూపం లేకపోవును।

౧౭౧ యొకటి లేకుంటే జ్ఞానం లేదు గనక। సర్వజ్ఞత్వం లేదు। కించజ్ఞత్వం లేదు।

౧౭౨ జ్ఞానం యెన్నడూ లేదు గనక। యేదివున్నదో అదే శుద్ధం। దానికి మొదలు కొన
లేదు గనక అదే అది। నామము లేదు రూపము లేదు।

౧౭౩ యీశరీరమందు వున్నది లేకవున్నది గనక। సార్వకాలం అదేవున్నది। మాట్లాడ
దు। చూడదు। త్రిపుటి యేలాగు వుండీని। వినుటన్నదు సంభవించదు।

౧౭౪ అందుకే యీశరీరమందు వున్నది యెన్నడూ లేదు।

౧౭౫ వున్నదానికి అర్థమాత్ర సాక్షి।

౧౭౬ వున్నది కారణంగాదు గనక కార్యాలకు మూలం యెన్నడూ లేదు గనక।

౧౭౭ యొకతోటే నాదంపాయను। చిత్తే నాదం। చిత్తే కళ। చిత్తే బిందువు।

౧౭౮ వాక్కుటి లేకుంటే అనేకాలు యెన్నడూ లేవు।

౧౭౯ యీశరీరమందు వున్నది లేకవుండుటమే శుద్ధ ప్రసాదము।

౧౮౦ యెంగిలి అన్నం యెన్నటికి కాదు।

౧౮౧ వున్నది యెన్నడు తినదు। గనక।

౧౮౨ వాక్కుటి లేకుంటే అనేకాలకు మూలం యెన్నడు లేదు।

౧౮౩ బింబము లేదు గనక ప్రతిబింబం యెన్నడు లేదు।

౧౮౪ యీశరీరమందు వున్నది లేకవున్నది గనక। వ్యవహారం కించత్తు సంభవించదు

౧౮౫ నిరాకార నిరాభాసమైన దానికి యేలాగు చెప్పను। శఖ్యం లేదు గనక। యేమి
చెప్పగూడదు। సాధనము లేదు।

౧౮౬ భ్రమకు మూలం అహం బ్రహ్మాస్మి అనే జ్ఞప్తి రూపము। గనక।

౧౮౭ యెన్ని చెప్పిన గురుసాంప్రదాయం లేక వున్నట్టు పడదు।

౧౮౮ వున్నదానియందు సూర్యునియందు చీకటి లేనట్టే। పరబ్రహ్మస్వరూపం యెన్న
డు లేదు

౧౮౯ వున్నదానికి వికారాలు లేవు గనక। పరబ్రహ్మస్వరూపం వంటిది యెన్నటికి కాదు।

౧౯౦ భ్రాంతికి మూలం అదే గనక। గుణత్రయానకు మూలమెన్నడు లేదు।

౧౯౧ యీగుర్తెరిగే చైతన్యముకు మాయ జ్ఞానమని వున్నది।

౧౯౨ యీగుర్తెరిగే శరీరముకంటె। ముందే నిజస్వరూపం తానేతానై స్వతఃసిద్ధమై వున్నది।

౧౯౩ ముఖ్య అరుంధతివంటినిరాలంబం। స్థూలఅరుంధతిలో కేవల యోజనంవాడి శెను

౧౯౪ యీశరీరమందు వున్నది గుర్తెరిగే చైతన్యంవిసర్జిస్తే నిరాలంబమే స్వతఃసిద్ధం।

౧౯౫ సాక్షిత్వం నిషిద్ధమని గుర్తెరిగేదిస్థూల అరుంధతివంటిది గనక దానికి ప్రయోజనముతీరెను।

౧౯౬ ముఖ్యఅరుంధతి వారికె గనక। ఇది జ్ఞాపకంవస్తే అదేచైతన్యం।


౧౯౭ సకలవాసనలు మొనకకే।

౧౯౮ అందుకే యీగుర్తెరిగే చైతన్యంఅనే పరబ్రహ్మం నీవుకావు।

౧౯౯ అది లేకుంటే యేలాగు వున్నదో అదే నిజస్వరూపం అనేఅచలము అదిశుద్ధమ నికీర్తి। వాక్కైనా బాధలేదు। గనక।

౨౦౦ శుద్ధం గుర్తెరిగే చైతన్యమని నమ్మకుమా। ఇదిమహా రహస్యం। ఇంతకంటే అధికంలేదు।

ఇతి॥ శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
సాందీపవాక్య ప్రకరణం సంపూర్ణం.



* కందార్థము *

(౭) మొనకనుకలలో పలనే *నరుదెంచితిమీరలట్లయరుదెంచితిరీ*మొనకజననేను మీరలు * మొనకత్రోజనువారమనుచు *యెరిగేటికొరకూ *గ్రంథముజేస్తి నెరిగియీవరకూ * గురుబోధంచనుమేల్క * నరులారచేకొంటెమొనకానెకలజోలి నెరిగున్నని ల్వదం * చెరిగేటికొరకూ * గ్రంథముజేస్తి * నెరిగియీవరకూ ॥

క॥ యీకలకందములనువిను * శ్లోకలనరులారమీకి వొప్పిదమైనన్ *
నేకలగనుకరచించితి* యీకలమోక్షము దండ నగునివివినిన్ ॥౧॥

క॥ లేనినీరాక దేస్య * స్నానందమునీకు గురుపూర్ణబుగ్ *
పూని తెలిపిమేల్కొల్పిన * నేనవకను నీవుభోక్త నిమేల్కదిరా ॥౧౩॥

(౬) * శ్రీ మించునచలబోధను * యేమహనీయుండు జేసి * యగజల్లెనోయీ * భూమిన్ సుజనులకొరకా * రామనుగంన్వయజశివ * రామాదీక్షితులర్ * తలచియ ప్పారావ్ * గుణతతులర్ * ప్రేమాత్రో బాగడీనే భూమీనిజర్ రు పరశు * రామాసీతా రామస్వామికి మొక్కి-శివరామాదీక్షితులర్ * తలచియప్పారావ్ - గుణతతులర్ ॥

కం॥ కేరుచు మిమువినుమనినే * సారెకుమీచుట్టుదిరిగి సన్నుతి జేశే *
తోరపుబోధకుమూలం * బైరెవ్వరో వార్నిదలచి వరుసనుతింతుర్ ॥౧౪॥


కం॥ యీక్షితి శివరామాహ్వయ * దీక్షితులకు బోధ జేశి దిద్దినసామ్యా *
దక్షునిశ్రీధరమూర్తిని * నిక్షేముగాదలంచి నేవినుతింతుర్ ॥౧౫॥

కం॥ దక్షిణామూర్తియనదగు * నీక్షితి శివరామనామ దీక్షితులనుచున్ *
వీక్షింత్తురాస్యులతనిక * పేక్షునుదండములు బెట్టి ప్రేమనుతింతుర్ ॥౧౬॥

కం॥ ఆదీక్షితులకృపకుదా * పాత్రైయ్యప్పయ్యమంత్రి పరియించెనుయీ *
మేదినితద్బోధనతని * పాదములకునతులొనర్చి ప్రార్థింతుమదిన్ ॥౧౭॥

కం॥ నుతిజేశెదనప్పయ్యన్ * గతికైకొల్చతడుబోధగ నెనో నేనా *
ప్రతి లేనిపరశురామ * క్షితిసురవంశ మణియైన సీతాపతికిన్ ॥౧౮॥

కం॥ బుచ్చి వెంకమ్మతల్లిని * చెచ్చెర పెండ్లాడి కాశి శేతువదాకన్ *
విచ్చలవిడియొగజల్లెను * సచ్చరితుల కచలబోధసాకల్యముగాన్ ॥౧౯॥



* శ్రీశివరామదీక్షితచూర్ణిక *

శ్రీమద్గురు కరుణాకటాక్ష వీక్షణవిచక్షణ సంపూర్ణ। ఋగ్యజుస్సామాథర్వణతర్క-వ్యాకరణ మీమాంస భాట్టప్రకార। వేదవేదాంత శాస్త్రాగమ।అష్టాదశ పురాణేతిహాస పరిశీలనం। శిష్యజనపరిపాలనం ॥ ౧ ॥

నిత్యానిత్యవస్తు వివేక। ఇహాముత్రార్థ ఫలభోగవిరాగ। శమదమశాంతి తితీక్షా శ్రద్ధోపరతి। ముముక్షుత్వ। స్వస్తికారోహణస్పర్శ త్రివిధదీక్షాపరం భక్తజన వశీకరం ॥౨॥

యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధ్యష్టాంగ యోగ। మంత్ర లయ హఠ రాజయోగ। నిష్ఠాగరిష్ఠాత్మ ధ్యాన రాధాయంత్ర షణ్ముఖీ శాంభవీ ఖేచరీ ముద్రాభ్యాస। ఆధార స్వాధిష్ఠాన మణిపూరకానాహత విశుద్ధాజ్ఞయ సహస్రారచక్ర పరిశోధకం ఆత్మబోధకం ॥3॥

ఆకాశ వాయు రగ్ని జల పృథ్వీ। శబ్ద స్పర్శ రూప రస గంధ। శ్రోత్ర త్వక్చక్షు జిహ్వాఘ్రాణ। వాక్పాణి పాద పాయూపస్థ। వచన దాన గమన విసర్గానంద। మనో బుద్ధి చిత్తాహంకార। ప్రాణాపాన వ్యానోదాన సమానాన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానంద మయ పంచకోశ। విశేష విమర్శ సచ్చిదానందం। వందితమునిబృందం॥౪

స్థూల సూక్ష్మ కారణ మహాకారణ। విశ్వతైజస ప్రాజ్ఞ ప్రత్యగాత్మ। సత్వ రజ స్తమశ్శుద్ధ సాత్వీక। జాగ్రత్స్వప్న సుషుప్తి తుర్యావస్థాకారోకార మకార ఓంకార మాతృకా చతుష్టయ విచారణీయ్యం। తను చతుష్టయాతిశయం ॥౫॥

ఈశ్వర తనుచతుష్టయ। విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృత ఈశ్వర। సద్యోజాత వామదేవ అఘోర తత్పురుష ఈశాన పంచబ్రహ్మ। శరీర నివృత్తి ప్రతిష్ఠా విద్యా శాంతి శాంత్యాతీత పంచవిషయ। క్రియాశక్తి జ్ఞానశక్తి ఇచ్ఛాశక్తి ఆదిశక్తి పరాశక్తి పంచకళా। బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వర సదాశివ పంచకర్తోత్పత్తి। స్థితి ప్రళయ సర్వసాక్షి। సూర్య చంద్రాగ్ని బ్రహ్మానందాతిశయస్థాన। సర్వ కర్తృత్వ సర్వపాలకత్వ సర్వ సంహారకత్వ సర్వ నియంతృత్వ సర్వభోక్తృత్వ సర్వేశ్వరత్వాది షడ్గుణైశ్వర్య భోగానుభవం। మహానుభావం॥౬॥

ఇడా పింగళా సుషుమ్నాంతర్గత। బంధత్రయ। రేచక పూరక కుంభక। మూలాంధర జాలాంధర వోడ్యాణ బంధవిమోచన। శ్రవణ మనన నిధిధ్యాస। వర్ణాశ్రమ కుల గోత్ర నామ రూప షడ్భ్రమ। క్షుత్పిపాస జరామరణ సుఖ దుఃఖ షడూర్మిరహితం। [illegible]ంతసహితం ॥౭॥

తత్వమస్యాది మహావాక్యార్థ లక్ష్యార్థ బ్రహ్మైక్యాను సంధాన నాదు బిందుకళాతీత అద్వయ అవాచ్య అచింత్య అవ్యయ నిత్య శుద్ధ బుద్ధప్రజ్ఞాన ఘననిర్వి కల్ప నిర్వచన నిర్వికార నిరాకార నిశ్శబ్ద నిరతిశయ నిరుపమాన నిర్మల నిర్గుణ నిరవ యవ నిరంధ్ర నిర్విశేష నిరుపద్రవ నిషిద్ధ నిష్కర్మ నిష్కళంక నిష్ప్రపంచ నిరంజన నిరాభాస సర్వవికారశూన్య సహజామనస్క రాజయోగ సమాధ్యాధ్యక్షం। శ్రీశివ రామదీక్షం ॥౮॥

తచ్చరణ సరసీరుహయుగళ సంజనిత మకరంద బిందు సందోహాస్వాద మత్త భృంగాయమాన। శ్రీమత్కంబాలూరి అప్పబ్రహ్మ ప్రియశిష్యరత్న। పరశురామాన్వయాంభోధి శరద్రాకాపూర్ణ సుధాకర శ్రీమత్కౌండిన్యమౌని గోత్రోద్భవ కోటీశ్వర నామధేయ।తత్పత్ని సుబ్బమాంబాగర్భసంజాత।వేంకటనారసింహదాసోహం। సం తతంభజామి ॥౯॥

ఇతి॥ శ్రీమత్పరశురామ నరసింహదాసకృత
శ్రీశివరామదీక్షితచూర్ణిక
సంపూర్ణం.

* భద్రాద్రిరామశతకము. ౧౦౬॥ *

సీ॥ శ్రీకరలోకప్రసిద్ధుడైపరశురా। మాన్వయాంబోధి హిమాంశుడైన।
కూలంకషజ్ఞాన కోటీశ్వరునకుశ్రీ। సుబ్బమాంబకు నేను సుతుడనయ్యు।
నరసింహదాసుండనని పేరువిలసిల్లి। యమలకంబాలూరియప్పగురుని।
కరుణాకటాక్షంబుగలిగి వేదాంతార్థ। సారము తెన్నుగా సంగ్రహించి।
గీ॥ భరితముగ నూటయెనిమిదిపద్యములును। ప్రేమ గోజెప్పి మీకునర్పించినాను
రమ్యగుణధామ భద్రాద్రిరామపరశు।రామనరసింహదాససంరక్షితాంహ్వ॥

* భావార్థము *

ఈజగతిలో ప్రఖ్యాతిజెందిన పరశురామవంశమనే సముద్రమునకు చంద్రుడును పరిపూర్ణజ్ఞాన స్వరూపుడును అయిన కోటీశ్వరునకు సుబ్బమాంబకుపుత్రుడనై

నరసింహ్వా దాసుయను పేరుచే ప్రసిద్ధిజెంది కంబాలూరి అప్పారావు సద్గురు కరుణాకటాక్షముచే బ్రహ్మవిద్యయగు వేదాంత సారసంగ్రహమును చక్కగా గ్రహించి నూటయెనిమిది పద్యములుజెప్పి మీకు యర్పించినాను, మనోహరమైనగుణములతో ప్రకాశించుచు భద్రాచలమునందు శ్రీరామా పరశురామ నరసింహదాసుని రక్షించు నామముగలవాడా.

* నాదనామక్రియ-చాపుతాళము. *

॥పల్లవి॥

అదుగోచూడండీ । గురుపద । మిదుగో తెలియండీ ॥

॥అనుపల్లవి॥

అదుగోచూడండదరక బె దరక । కదలక మెదలక వదలక యున్నది॥ అదు॥ ౧॥

చరణము

వట్టిమాటగాదుదానిపట్టబోతేరాదు ।దిట్టముగాదానిగుట్టుదెలిసి తెబ్బట్టబయలునైగట్టిగ నున్నది ॥అదుగో॥౨॥ మత్తులైనవారు దాని మర్మమెరుగ లేరు । ఉత్తదిజగమని చిత్తము నిలిపితే సత్తుచిత్తుగాక సమరసమైనది ॥అదుగో॥౩॥ నలుపు యెరుపుగాక దూసరి తెలుపు మెరుపులేక మెలకువతో దాని కీలుదెలసితే । వెలుపలలోపల యేకమైయున్నది। అదుగో॥౪॥గొప్పకొంచెమనక కనురెప్పపాటులోగా అప్పగురునిపది నెప్పుడుతలచితే తప్పకయెందునుయొప్పుగ నున్నది॥ ॥అదుగో ॥౫॥

* పరశురామసీతారామశతకము. *

క॥ శ్రీరామషడక్షరజప * తారకసాంఖ్యామనస్క*తత్వములో నన్
సారముగనినై కుంఠము * చేరితివౌ పరశురామ*సీతారామ ॥౧॥

క॥ ॥అష్టాంగయోగములుబహు * నిష్టతో సాధించినావు* నిర్మలమతిచే
స్పష్టముగ రాజయోగి * శ్రేష్ఠుడవౌ పరశురామ*సీతారామ ॥౨॥

క॥ బాలులకునువృద్ధులకును * స్త్రీలకునుపదేశమిచ్చి*చైతన్యములన్
చాలుగమోక్షముజేస్తివి * శీలముగలపరశురామ * సీతారామా ॥౩॥

క॥ భావించితిపదపద్మము * గావించితిపూజభజన * గానముచాలన్
రావింతిచిసత్కృపనిను * సేవించితి పరశురామ *సీతారామా ॥౪॥

కం॥ పరసతులుమాతృపగిదిని * పరధనములు పెంచుపగిది* భావములోనన్
గురువాక్యపదవినుంటివి * స్థిరముగవరపరశురామ * సీతారామా॥ ౫॥
కం॥ భూషించినప్రహృష్టంగక * దూషించినరోషపడక*దుర్మార్గులతో
భాషింపబోకమాయకు * శోషించినపరశురామ*సీతారామా ॥౬॥
కం॥ త్రుంపితివివిషయసంఘము * దంపితివిభూతచయము*తత్త్వంబునకున్
కంపితిమాయాపటమును * చింపితివో పరశురామ*సీతారామా॥ ౭॥
కం॥ నరుడవుగావీజగముల * గురుడవుసద్భక్తజనుల * కోర్కెలుదీర్పన్
పరుడవుఅవ్యయమునకును * స్థిరుడవువరపరశురామ*సీతారామా ॥౮॥
కం॥ నరులకుమోక్షంబిచ్చుట * ధరయందుననీవెకాని*దైవమువేరే
యెరుగరుశిష్యజనంబులు * స్థిరముగవరపరశురామ*సీతారామా॥౯॥
కం రవిచంద్రవహ్నిమండలి* వివశుడవైనిలచి జలద * విన్యులేఖా
రవమునవెలుగుచునుండె * శివుడవుగద పరశురామ*సీతారామా॥౧౦॥
కం॥ నీవారశూకశిఖరము * భావించినసూక్ష్మమధ్య*పరమాత్మైక్యం
జీవుని జేశినవారలు * శేవింతురుపరశురామ * సీతారామా॥౧౧॥
కం॥ నల్లనియెర్రనిపచ్చని * తెల్లనిరూపములయున్న * తేజోరూపం
బెల్లనగాంచినతత్త్వము * చెల్లునువరపరశురామ*సీతారామా॥౧౨॥
కం॥ శుద్ధిగయాత్మనుచేశిప్ర * సిద్ధుడవైవామదేవ*శివయోగులుసం
సిద్ధులుశుకసారణులలో * సిద్ధుడవౌపరశురామ*సీతారామా॥౧౩॥
కం॥ కంన్నులు చాలునుమూశిన * పంన్నగవినబడుచునున్న*ప్రణవములోనన్
వెన్నెలబయలునుగనుపడు * చింన్నెలుగద పరశురామ*సీతారామా॥౧౪॥
కం॥ సంతతముబ్రహ్మబోధయు * మంతనముననాటిమూల*మాయానువిడిసీ
చంతను జేరినజనులకు * చింతేలనుపరశురామ*సీతారామా॥౧౫॥
కం॥ ముద్రలలోపలశాంభవి * ముద్రనునాసాగ్రమందు * మోదముతోడన్
భద్రముగజూచుపురుషుడు * చిద్రూపుడు పరశురామ *సీతారామా॥౧౬॥
కం॥ గురుకరుణచాతదరచగ * సరసంబుగరాజయోగ * సాంఖ్యంబునకున్
యిరువదియారోతత్త్వము *స్థిమాయనుపరశురామ*సీతారామా॥౧౭॥

కం॥ ఉన్మీలితాక్షుదృష్టిని * తన్మయమునబొందిమరచి*తానేతానై
జన్మముమరణముబాశిన * చిన్మయుడవు పరశురామ * సీతారామా॥౧౮॥

కం॥ అంతర్లక్ష్యముజెప్పిన * అంతర్బహియందునిండి * యాత్మనుగనితా
స్వాంతముగలశిసవారికి * చింతేలనుపరశురామ * సీతారామా ॥౧౯॥

కం॥ నాతికిమీదనునిలచిన * నాతికికోతికినిమీద*నాసాంపాపో
జ్యోతినిగలశినవిర్మల * చేతనుడవుపరశురామ * సీతారామా॥౨౦॥

కం॥ దండనశాయకశిష్యుల * బంధముమోక్షములరెంటి * బాపితివాప
ద్బాంధవుడవుదీనదయా * సింధుండవు పరశురామ*సీతారామా॥౨౧॥

కం॥ కామక్రోధములోభము*వ్యామోహామదములాది*వ్యాపారములం
పామరముviడిచిమోక్ష*క్షేమముగలపరశురామ*సీతారామా॥౨౨॥

కం॥ మతములుగలవెన్నైనను*మతభేదముశాయబోక*మతమిడుచుటసం
మతమనిచెప్పినవచనము*శ్రుతివచనముపరశురామ*సీతారామా ॥ ౨౩॥

కం॥ సమరసభావముకొరకై*శమదమముతితిక్ష శాంతి*శ్రద్ధోపరతుల్
విమలముగగలిగియుంటివి *స్థిమితమునరపరశురామ*సీతారామా॥ ౨౪॥

కం॥ అరణిగయాత్మనుపుత్తర*యరణిగ్రహణంబుచేశి*యాధ్యానముచే
దరచగబ్రహ్మంబైతివి*స్థిరముగవరపరశురామ*సీతారామా॥ ౨౫॥

కం॥ గురుడవుబ్రహ్మవువిష్ణువు*హరుడవుపరమస్వరాట్టువే*యవ్యయుడే
పరుడవుమూలవిరాట్టువు*స్థిరుడవు వరపరశురామ*సీతారామా॥ ౨౬॥

కం॥ నిరుపమనిర్మల నిర్గుణ*నిరుపద్రవనిష్కళంక*నిష్కర్ముడవై
పరతత్వమూలమైతివి*స్థిరముగవరపరశురామ*సీతారామా॥ ౨౭॥

కం॥ నిరతంబాత్మసమాధిని*పరమానందంబుజెంది*ప్రకృతికిపరమై
చరియించకనిలచిన*స్థిరమానసపరశురామ*సీతారామా॥౨౮॥

కం॥ వృద్ధాచార్యుని గొని*శ్రద్ధాభక్తియునుగల్గి*శాంతత్వమునన్
బుద్ధిస్థిరముగజేసితివి*సిద్ధంబుగ పరశురామ*సీతారామా॥౨౯॥

కం॥ భూతలమున నజ్ఞానులు*ఖ్యాతిగజన్మాంతరముల*గనజేశినయా
పాతకవార్ధి[illegible]ము*శేతువగదపరశురామ*సీతారామా॥30॥

* తత్వం *

రాగం కళ్యాణి-ఆటచాపు తాళం

పల్లవి

మొగజల్లినారే । గురుమంత్రముల । మొగజల్లినారె ॥

అనుపల్లవి

సొగసు జేసివారు సుగుణబృందములాకు । పగలురాత్రులుగాని । పరవస్తువనుబోధ॥ మొగ॥

చరణములు

శివరామదీక్షితులు ప్రవిమాలమైనట్టి । నవనీలా నచలాభావంబీదే కనుమాని ॥మొ॥౨॥

చింతాలబాసి నిశ్చింతాత్మ గురుభక్తి । సంతాతమునుగల్గి । చింత జేరినవారి॥ మొ ॥౩॥

క్షరమక్షరములాను పరికించిజ్యోతిని । సరగునగన్నట్టి పరమాపావనులాకు ॥ మొగ॥౪॥

ధరలోభాగవతులవరకృష్ణగురుయోగి। మురయూచులక్ష్మణదాసగనుమనిద్వాద॥ మొగ

జ్ఞానాంజనేయము

॥ఉ॥ శ్రీసుదఖండ తేజమగు చిన్మయమూర్తి విశేషదాయికిన్ ।
కోమలనీలవర్ణునకు కూరిమిసద్గురురామచంద్రునన్ ।
సోమదినేశవంశ్యులను సుస్థితివర్గెటిపాపరేణికిన్ ।
నామదిలోను మ్రొక్కి కృతినాథునిగాగ్రై కొందు వేడ్కతోన్ ॥

మ॥ శివుడున్ విష్ణుడు బ్రహ్మయంచుజగతిన్ జెచింపుచునుండగా ।
శివుడున్ విష్ణుడు బ్రహ్మలేకయవలన్ చెన్నొందు నొక్కండునై ।
సవిశేషస్థితినుండునట్టిపరమున్ సేవించి యీకావ్యమున్ ।
భువినాచంద్రకతారకంబుగనునే బొల్పొందగాబల్కెడిన్ ॥

మ॥ రక్తశ్వేతము కృష్ణనీలముమహా రమ్యంబుగా పీతమున్ ।
యుక్తంబన్నియునొక్కటౌచుగలయన్ యేపారగా తీతమై ।
వ్యక్తంబై పరమైవెలుంగునవలన్ యేరూపమున్ లేకయున్ ।
శక్తిసహితముగాగనుండుగురునిన్ సేవింతునైక్యార్థనై ॥

సీ॥ వెలయదుర్గలక్ష్మివాణినామంబుల । లోకమందుపూజ లొందుచుండు ।
నట్టిమువ్వురకును నవ్వలపరమైన । శక్తిదలతుకాలతుచిత్తమందు॥

* ఆనందానుభవే *

* ద్విపద *

శ్రీరామరఘురామ సీతాభిరామ। శూరాగ్రిణ్య సంస్తుతదివ్యనామ।
పరమపూరుషభక్తభవబంధహరణ। పరమాత్మలోకైకపావనచరణ।
విశ్వస్వరూపనిర్విషయచిద్రూప। శాశ్వతసద్భావసద్గురుదేవ।
లోకోపకారమాలోకించినేను। నీకటాక్షముననానేర్చినయటుల।
పరగమూఢులకైనపరతత్వవిద్య। కరతలామలకంబుగాతేటపరతు॥

* తత్వము *

గురుచరణం। భజశరణం। సద్గురుచరణం। భవహరణం।
శరణాగత జనశరణం। భవసంహారణం। నిగమాభరణాంతరణం ॥గు॥౧॥
హలకులిశధ్వజజలజసురేఖా। జ్వలసురసాలకిసలరుచిభరణం॥
వనజోద్భవభవ సనకసనందన। మునిజనమానస వనజవిహరణం॥ ॥గు॥౨॥
నిరతాశ్రితమర్భరదురితతమో। త్కరభిన్న ఖరసుధాకరకిరణం॥ ॥గు॥౩॥
వరయోగివరామరవిమలాంతః। కరణావరణస్ఫురణాంతరుణం॥ ॥గు॥౪॥
కలితధ్యానాచలహృచ్ఛేషా। చలదాసదృగంచలసంచరణం॥ ॥గు॥౫॥

* గురుపాదుకాస్తోత్రం *

శ్లో॥ శ్రీసమంచితమవ్యయం పరమప్రకాశమగోచరం।
భేదవర్జితమప్రమేయ[illegible]మాద్యమకల్మషం।
నిర్మలంనిగమాంత[illegible]మప్రతర్క్యమబోధకం।
ప్రీతరేవహి [illegible]తరభావయేద్గురుపాదుకాం ॥౧॥
శ్లో॥ నాదబిందుక[illegible]ం దశనాదభేదవినోదకం।
మంత్రరాజ [illegible]న్నిజ మండలాంతరభాసితం।
పంచవర్ణ[illegible]ముద్భృత మాదికారణమచ్యుతం ॥ప్రా॥ ॥౨॥
శ్లో॥ స్థూలసూ[illegible]కారణాంత్రరఖెలనంపరిపాలనం।
విశ్వతై[illegible]చేతసమంతరంనిఖిలాత్మకం।
చిత్ర[illegible]ర్ణమంతరచిత్సమాధి నిరూఢనం ॥ప్రా॥ ॥౩॥

౨౮. శక్తిద్వయనిరాసకంబైన శుద్ధనిర్గుణతత్వ కందార్థానేక సదృష్టాంతప్రకాశిక

శ్లో॥ పంచపంచహృషీక దేహామనోచతుష్క పరస్పరం।
పంచభూతసకామషట్క సమీరశబ్దనిరంతరం।
పంచకోశగుణత్రయాదిసమస్తధర్మవిలక్షణం॥ప్రా ॥౪॥

శ్లో॥ వ్యోమవద్బహిరంతరస్థిత మక్షరంనిఖిలాత్మకం।
కేవలంపరిపూర్ణ మేకమజన్మహిప్రతిరూపకం।
బ్రంహ్మతత్వవినిర్మితంనిరతానుమోక్షమబోధకం॥ప్రా॥ ॥౫॥

శ్లో॥ బుద్ధరూపమబుద్ధకంత్రితయైకకూటనివాసినం।
నిశ్చలంనిరతాప్రకాశమనేక సదృశమూలకం।
పశ్చిమాంత్రరఖేలనంనిజసిద్ధసం యమగోచరం॥ప్రా ॥౬॥

శ్లో॥ హంసచారమ ఖండనాదమనేక వర్ణమరూపకం।
శబ్దజాలమయం చరాచరజంతుదేహానివాసినాం।
చక్రరాజమనాహతోద్భవ మేకవర్ణమతఃపరం॥ప్రా॥ ॥౭॥

శ్లో॥ తప్తకాంచనదీప్యమానమహానురూపమరూపకం।
చంద్రకాంతరతారకైరసముజ్వలంపరమంపదం।
నీలనీరదమధ్యమస్థితవిద్యుదావళిభాసితాం॥ప్రా॥ ॥౮॥

శ్లో॥ హృద్గతంవిమలంమనోజ్ఞ విభాజితం పరమాణుకం।
హీరమధ్యసునీలసన్నిభ మాదిబిందునిజాంశకం।
సూక్ష్మకర్ణికవాసినం జలవంహ్నిరూపకమీశ్వరం॥ప్రా॥ ॥౯॥

శ్లో॥ పంచవర్ణకకంసమస్తరు[illegible]త విచారణం।
చంద్రసూర్యచిదగ్నిమండ[illegible]ఘునచిన్మయం।
చిత్కళాపరిపూర్ణమంతర చి[illegible]నిరీశ్వరం॥ప్రా॥ ॥౧౦॥

శ్లో॥ పంచభూతసులక్షదక్షనభావమ[illegible]ణం।
విద్యుదాది ధగద్ధగద్ధగితంవినోదవివ[illegible]।
భిన్నమాత్రయవర్తినం సదసద్విలాసమ[illegible]యికం॥ప్రా॥ ॥౧౧॥

శ్లో॥ జన్మకర్మవిలీనకంరణ హేతుభూతమభూతకం।
జన్మకర్మనివారకంరుచి పూరకంభవతారకం।
నామరూపవివర్జితం నిజనాయకంసుఖదాయకం॥ప్రా॥ ॥౧౨॥

*సీతారామాంజనేయసంవాదము. *

కం॥ ఆరయుమదబ్బాల్యంబున*గారవమునచిత్తశుద్ధి*కరముగ నాకున్
తారకయోగము దెలిపిన * నారాయణ గురువులను*మనంబున గొల్తున్ ॥

తా॥ నిత్యానిత్యవస్తువులను విచారించుటకును, బాల్యదశయందే మనస్సును పరిశుద్ధమగుటకును, అతిప్రీతితో బ్రహ్మప్రాప్తిసాధ్యమైన తారకయోగమును నాకుపదేశించిన నారాయణగురువులను మనస్సునందు సేవించుచున్నానని తాత్పర్యము.

సీ॥ ఘనపాపములనుమాపదనుతాపమును బాప*దనరూపమునుజూపదనరువాని
దనుకాయమును ద్రోయ బెనుమాయనోగిమాయముగ జేయగుటిడాయదగినవాని
మునుకారణశరీర మునుజీవనవికార*వరకారణము జేర బరగువాని
దనయందుజగముందుదాబొందుగానొందు*చెలువొందువిందుగా దెలియువాని।

తే॥ నిగమనిగదితసుగుణములగణితముగ*మిగులనిగుడగ సగుణుడైయగుణుడగుచు।
బగలు రేయనకొకరీతి నెగడువాని*శ్రీమహాదేవగురుని భజింతు నెపుడు ॥

తా॥ బ్రహ్మహత్య సురాపానము బంగారుదొంగిలించుట మొదలైన మహాపాపములను నశింపచేయువాడును, స్థూలదేహసంబంధములైన ఆధ్యాత్మికము ఆధిభౌతికము ఆదిదైవికము లనెడుతాపములను పోగొట్టువాడును, శిష్యులకుసచ్చిదానందనిత్యనిర్మలత్వమనెడుపంచలక్షణములుగల పరబ్రహ్మస్వరూపమును తెలిసికొనదగినఅపరోక్షజ్ఞానమునుకలుగజేసిఆపరబ్రహ్మమైనతన్ను సందర్శింపచేయువాడును సూక్ష్మశరీరధర్మములైన ఆకలిదప్పి మొదలగునవి లేనివాడును పదునాలుగులోకములను సంసారభయంకరచిక్కులుపెట్టుమహామాయనుమాయముగ చేయువాడును అనృతమును జడమును దుఃఖమును లేనిపరబ్రహ్మనిష్ఠకలవాడును కారణశరీరధర్మములైన అజ్ఞానము బడలిక నిద్రశ్రమ దుఃఖము మొదలగునవి లేనివాడును జననమరణాదివికారములు లేనిదై లోకములనుపుట్టింప పెంప చంప కారణమైన పరబ్రహ్మస్వరూపమైనవాడును, తన తెలివియందే సమస్తముకలుగుచున్నది గనుకలోకములుతనకంటె వేఱుగాలేవనెడు దివ్యజ్ఞానముగలవాడును వేదములలో చెప్పబడినసర్వజ్ఞత్వముసర్వేశ్వర

త్వము సర్వాంతర్యామిత్వము సర్వభోక్తృత్వము సర్వస్వతంత్రత్వము సర్వస్రష్టృత్వము సర్వపాలకత్వము, సర్వసంహారకత్వము మొదలైన మంచిగుణములు కలవాడును పొగడుటకును ధ్యానించుటకును తగిన అప్రాకృతదివ్యమంగళ విగ్రహములుగల బ్రహ్మవిష్ణు రుద్రమహేశ్వర సదాశివుల నెడు పంచకర్తృరూపుడైనవాడును వాక్కుచేత ఇట్టిదని చెప్పుటకును మనస్సుచేత ఇట్టిదని ఊహించుటకును శక్యముగాని పరబ్రహ్మ స్వరూపమైనవాడును కాలనిర్ణయము లేక యెప్పుడును స్వయముగ ప్రకాశించువాడును అయిన మహాదేవాచార్యులను ఈగ్రంథమును నిర్విఘ్నముగ ముగియుటకు ధ్యానించుచున్నానని తాత్పర్యము.

సీ॥ తనవైరాగ్యంబు గనుగొని సిగ్గుచే * సనకాదిమును లడవిఁ దనొదుఁగ ।
తనదుసద్భక్తిచే దగగట్టువడియింట * శ్రీకృష్ణుడాత్మీయ సేవజేయ ।
దనదువిజ్ఞాన తీర్థమునందు మునుంగుచు * గంగాదినదులెల్ల గంతులిడగ ।
దనదుపూర్ణాత్మ సంతతసమాధిని జూచి * ప్రహ్లాదుడాశ్చర్యపరతనొందు ।

తే॥ స్వకృతగీతాదిశాస్త్ర భాష్యంబు లెల్ల * వేదతుల్యంబులై ధాత్రి వెలయుచుండ
వామదేవశుకార్జున వ్యాసభీష్మ * సదృశుడేకోజనార్ధన స్వామి వెలసె ॥

తా॥ వామదేవమహర్షి శుకయోగి అర్జునుడు శ్రీవేదవ్యాసులు భీష్మాచార్యులు మొదలగువారితో సాటియైన ఏకోజనార్దన గురుస్వామి తన ఇహపరలోకభోగవిరక్తిని చూచి సిగ్గుపడి సనకుడు సనందనుడు సనత్కుమారుడు సనత్సుజాతుడు నారదుడు మొదలగువారు బ్రహ్మవెనుక దాగగాను, శ్రీకృష్ణమూర్తి భక్తియనెడు త్రాళ్లచేత కట్టుబడి తనకు శుశ్రూష చేయగాను గంగా కావేరి మొదలైన మహానదులు తనవిజ్ఞానమనెడు పుణ్యతీర్థమందు స్నానముచేసి పరిశుద్ధిజెంది మహానందముతో గంతులు వేయగాను ప్రహ్లాదుండు తన నిర్వికల్ప స్థితినిజూచి ఆశ్చర్యపడగాను, తనచేత రచియింపబడిన స్మృతులును శృతులును సూత్రములును శాస్త్రములును భాష్యములును వేదములతో సమానములై లోకములలో ప్రసిద్ధిజెందుచుండగా, ప్రకాశించెనని తాత్పర్యము.

సీ॥ అఖిలభూతంబుల నాడించుమాయను * సొంపుగానెవ్వడాడింపుచుండు ।
గురుజనంబుల కెల్ల గురువులై తగుహరి*హరుల కెవ్వడుగురు వగుచునుండు ।
వివిధలోకంబుల వెలిగించి వెలుగుల*నించి యెవ్వడు వెలిగించుచుండు ।
ప్రభువుల కెల్ల సత్ప్రభువైన బ్రహ్మకు*బ్రభుడై చు నెవ్వడు పరగుచుండు ।
తే॥ సగుణనిర్గుణరూపుడై నెగడుచుండు*నమ్మహాదేవగురువరు నభినుతింప ।
సకలనిగమాగమాంతశాస్త్రంబులో పాననగమము బోంట్లకు నుతింపనలవియగునె।

తా॥ బ్రహ్మ విష్ణు రుద్రుడు మహేశ్వరుడు సదాశివుడు విరాట్పురుషుడు మొదలైన సమస్తజీవకోట్లను శరీరేంద్రియాదులచే ఆత్మయనెడు భ్రమలో చిక్కించి భ్రమింపజేయు మాయాప్రకృతిచిక్కులలో తాను చిక్కక ఆమాయాప్రకృతి వేషకత్తెసొగసుగ ఆడించుచుండెడువాడును, లోకగురువులైన బ్రహ్మ విష్ణు రుద్రాదులకు జనకుండై యుండువాడును, బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివ విరాట్పురుషాండముల లోగల పదునాలుగులోకములను ప్రకాశింపజేయు సూర్యచంద్రాగ్నులను ప్రకాశింపజేయువాడును, దేవేంద్రుడు మొదలైన దిక్పాలకులకు ప్రభువైనబ్రహ్మకు ప్రభువైనవాడును, శాంతము శమము దమము మొదలైన అనంతకల్యాణ గుణములుగలవియును సగుణోపాసకులకు తగినవియును సకలోపని షత్స్వరూపములైనవియును ఐన బ్రహ్మ విష్ణు రుద్రసూర్య శ్రీరామకృష్ణనృసింహాది రూపములును సచ్చిదానంద నిత్యనిర్మలాది స్వరూపలక్షణములును గలదియును వేదాంతములచేత తెలియదగినదియును ఐన పరబ్రహ్మ స్వరూపముగలవాడై ప్రకాశించుచుండెడు ఆమహాదేవాచార్యుని ఋగ్యజుస్సామాధర్వములనెడు వేదములను వేదాంతములైన ఉపనిషత్తులును, కామికము మొదలైన ఇరువదియెనిమిది ఆగమములును ఆగమాంతములైన చర్యా క్రియా యోగ జ్ఞాన పాదములనెడు నాల్గింటియందు చెప్పంబడిన షడధ్వములతో గూడిన కర్మసాదాఖ్య కర్తృసాదాఖ్య అమూర్తిసాదాఖ్య మూర్తిసాదాఖ్య శివసాదాఖ్య మహాసాదాఖ్యలును అద్వైతబ్రహ్మసిద్ధి గాఢబ్రహ్మనందీయము గీతాభాష్యము ఉపనిషద్భాష్యము వేదభాష్యము మొదలైనశాస్త్రములును పొగడుటకు శక్తిలేని వగుచుండగా మావంటివారికి పొగడతరమా అని తాత్పర్యము.



* కందార్థము *

౭* శ్రీమత్సీతారామ స్వామికృపఁ జెప్పనయ్యె * సదసద్రహితం * బేమిపదార్థఁ మొదానిని*యీమహాకంద్దార్థఁములుగా*యిదివినరయ్యా*వోజనులారా యిటుగనరయ్యా వేమారునేమిమ్ము వేడేదింతియనుచున్నా*నామీదకృప జేసిననుజదువుమని మీరలివివినరయ్యా*వోజనులారా*యిటుగనరయ్యా॥ * * *

కం॥ ఆసీతాపతినటివి * శ్వాసమునంగొల్చికొంటి*సర్వేశ్వరుడం
చీసదర్ధ్భధను తేటగ * జేసితినివిసకలజనులు*చెవియొగ్గివినన్ ॥౨౦॥

* పరశురామసీతారామ శతకము *

కం॥ అకాశపంచకంబును*ప్రాకటముగ దెలశిన ష్ట*ప్రాకారంబుల్
ధీకొని దాటుచుమోక్షము*చేకొంటివిపరశురామ*సీతారామా॥౩౧॥

కం॥ లోకములమీదనిలచిన*వైకుంఠములోన ప్రస్న*వైభవమెల్లన్
చేకొనిహరివై యుంటివి*శ్రీకరముగ పరశురామ*సీతారామా॥౩౨॥

కం॥ బిందుత్రయములుదాటిన*సందేహము లేదమీద*సాయుజ్యముతా
పొందునుపరమానందము* జెందునువర పరశురామ*సీతారామా॥౩౩॥

కం॥ బిందువనాదముబుట్టెను*బిందును నాదంబుగలియ*బీజంబాయెన్
సందియుదెలశిన మోక్షము*జెందునువర పరశురామ*సీతారామా॥౩౪॥

కం॥ మోక్షాపేక్షకుసూడును*దీక్షులగై కొన్న వాడు*ధీరుడుతత్వా
ధ్యక్షుడు కారణసద్గురు*సీక్షాహరుఁడుపరశురామ*సీతారామా॥౩౫॥

కం॥ సోహంభావము జెందియు*దేహంబునభ్రాంతివిడిచి*తెలివొందినయా
దేహికినీకును మెప్పుడు*స్నేహముగదపరశురామ*సీతారామా॥౩౬॥

కం॥ అజ్ఞానవృత్తివిడిచియు*ప్రజ్ఞానముబ్రహ్మమనుచు*ప్రాజ్ఞులుబలుకన్
సుజ్ఞానంబున జేస్తివి*జిజ్ఞాసముపరశురామ*సీతారామా॥౩౭॥

కం॥ బ్రహ్మాహమస్మియనుచును*బ్రహ్మజ్ఞులు వేదమందు * పలుకగనీవే
బ్రహ్మప్రమాయామదగజ*సింహ్వవర పరశురామ*సీతారామా॥౩౮॥

కం॥ బుద్ధిగతత్వమసీయని*వృద్ధులు జెప్పెదరు సామ*వేదమునందున్
శ్రద్ధగతత్వంపదమైతివి*సిద్ధంబుగపరశురామ*సీతారామా॥౩౯॥

కం॥ ప్రియముగశ్రుతివాక్యంబుల*అయమాత్మాబ్రహ్మమనుచు*ఆర్యులుబలుకన్
స్వయమేబ్రహ్మంబాయను*శ్రియముగవరపరశురామ*సీతారామా॥౪౦॥

కం॥ గురువాక్యంబులునాలుగు*దరచగవాచ్యార్థలక్ష్య*తాత్పర్యములన్
యెరిగినయెరుకేబ్రంహ్మము*స్థిరముగవరపరశురామ*సీతారామా॥౪౧॥

కం॥ యీరావుత్తబట్టబయలును*భావములోయేమిలేక*పాయనుయనుచున్
నీవద్వైతామృతరస*శేవితుడవుపరశురామ*సీతారామా॥౪౨॥

కం॥ సారములేదనియీసం*సారములోబడకయమృత*సారమునీవా
ధారముజేసుకబ్రహ్మము*చేరితివౌపరశురామ*సీతారామా॥౪౩॥

కం॥ యెత్తినజన్మములెత్తక*సత్తుకుచిత్తుకునురెంటి*సాక్షివినీవై
వృత్తిదిజగమనినిశ్చల*చిత్తముగదపరశురామ*సీతారామా॥౪౪॥

కం॥ గంగాయమునలురెండును*సంగంబైయున్నచోట*సన్నపుకంతన్
బంగారుయతివబొందిన*శృంగారుడపరశురామ*సీతారామా॥౪౫॥

కం॥ కాయత్రయములునిలువని*మాయగదాయనుచును క్తి*మార్గముచాతన్
సాయుజ్యపదవినుంటివి*శ్రీయుతముగపరశురామ*సీతారామా॥౪౬॥

కం॥ ఆరిటిదూరముదోలియు*ఆరిటితెగనరికివేశి*యూరిటినెల్లన్
మీరియుముక్తినిధానము*చేరితివౌపరశురామ*సీతారామా॥౪౭॥

కం॥ నిందానిందలదగులక*మందామందములులేక*మదమత్సరముల్
పొందకసమరసభావము*జెందితివౌపరశురామ*సీతారామా॥౪౮॥

కం॥ దీక్షలమూటినిగైకొని*సాక్షాద్గురుమూర్తిసేవ*సలుపుచుయాత్మన్
మోక్షముగజేశిప్రకృతిని*శిక్షించినపరశురామ*సీతారామా॥౪౯॥

కం॥ మూలాధారములారిటి*మూలముభేదించిమించి*మూటికిమీదన్
మేలెరిగినిలచుపురుషుడు*శీలుడవరపరశురామ*సీతారామా॥౫౦॥

కం॥ ఆధారంబునశ్రీగణ*నాధుం వ, శ, ష, స, లుయనెడి*నాల్గక్షరముల్
శోధించిమీదికెక్కిన*శ్రీధరవరపరశురామ*సీతారామా॥౫౧॥

కం॥ స్వాధిష్ఠానపురంబున*పాదుగబ్రహ్మాధిపతిని* బ, భ, మ, య, ర, ల, లన్
సాధించిమీరాడి కెగసిన*శ్రీధరవరపరశురామ*సీతారామా॥౫౨॥

కం॥ వరమణిపూరకముననహరి*నామున్ డ,ఢ,ణ,త,థ,ల, * ద,ధ,న,ల,ప,ఫ, లన్
పరిశోధించియుమీరిన*స్థిరమానసపరశురామ*సీతారామా॥౫౩॥

కం॥ హరునియనాహతమునయ*క్షరములు క,ఖ,గ,ఘ,ఙ,చ,ఛ,జ,ఝ,ఞ, లన్
వరట,ఠ. లమీరాడి కెక్కిన*స్థిరమానసపరశురామ*సీతారామా॥౫౪॥

కం॥ స్వరములుషోడశదళమ*క్షరములుగలయావిశుద్ధ*చక్రమునందున్
క్షరజీవునధిగమించిన*స్థిరమానసపరశురామ*సీతారామా॥౫౫॥

కం॥ నిరతం బాజ్ఞేయంబున*అరయగ హం, క్షం, బనేటి*యక్షరములస
ద్గురునింగనుగొని వెడలిన*స్థిరమానసపరశురామ*సీతారామా॥౫౬॥

కం॥ గురుతరసాహస్రారం*బరయగ ఓం, కారనాద*మవ్యయమందున్
పరమాత్మగలశియుంటివి*స్థిరముగవరపరశురామ*సీతారామా॥౫౭॥

కం॥ శ్రీకరసద్గురుశేఖరు* సాకల్యముగానుపూజ * సలిపేక్రమమున్
చేకొనిచెప్పెదభక్తవ * శ్రీకరవరపరశురామ* సీతారామా ॥౫౮॥

కం॥ సరసిజలోచనవరముని * సురవందితదేవదేవ*సుందరతరమీ
చరణధ్యానముసేతును*స్థిరముగవరపరశురామ*సీతారామా॥౫౯॥

కం॥ కేవలభక్తినిరమ్మని*యావాహనజేశినిశ్చలా*నందముతో
భావాద్వైతంబుననే*సేవింతునుపరశురామ*సీతారామా ॥౬౦॥

కం॥ దాసజనావనభవహర*భాసురనవరత్నఖచిత*భర్మపువరసిం
హాసనమర్పణమీకును*జేశెదవరపరశురామ*సీతారామా॥౬౧॥

కం॥ మోదంబలరగసుందర*పాదాంబుజములకునేను*పాద్యములిత్తున్
వేదాంతవేద్యమలిన*చ్ఛేదనవరపరశురామ*సీతారామా ॥౬౨॥

కం॥ సుస్థిరమానసమునమీ*హస్తాంబుజములకు*నిర్మలామృతమర్ఘ్యం
బిస్తినిసతతముసన్నుతి*జేస్తినివరపరశురామ*సీతానామా ॥౬౩॥

కం॥ సతతముగంగోదకమును*మతిశుద్ధిగమీకుయాచ*మనియంబిత్తున్
హితముగగైకొనవయ్యా*శ్రితవత్సలపరశురామ*సీతారామా ॥౬౪॥

కం॥ ద్వాదశనద్యోదకముల*యాదరమునదెచ్చిమీకు*యభిషేకమునే
మోదముతోజేతుకలుష*చ్ఛేదనవరపరశురామ*సీతారామా ॥౬౯॥

---

* జ్ఞానాంజనేయము *

కం॥ గురుసేవావ్రతచర్యుడ*గురువాక్యోద్దిష్టితుడను*గురిగలవాడన్
గురుకరుణాకవివరుడను*గురుతరవేదాంతరంగ*గుహావాసితుడన్ ॥

ఉ॥ శ్రీగురుపాదపద్మములు చిత్తమునందలంచి కర్మముల్ ।
వేగమెకాల్చివేశిమది నేకముగా పరమాత్మగప్పియా ।
భోగమునందుదేలి మదిబూనితినొక్కవిశేషకార్యమున్ ।
గాగను జన్మసాఫలముగాగను యీకృతియేఘటించితిన్ ॥

గీ॥ పలుకుమన్నవాడుపరగంగగురుమూర్తి । పలుకుచున్నవాడు పరమగురుడు ।
పలుకువినుచునుండుబ్రహ్మంబునొక్కడే । ననుచుదెలియవలయునాత్మవిదులు ॥

(వేదాంతమంజరి)

* ద్విపద *

శ్రీగురుదేవదాక్షిణ్యసద్భావ*వాగగోచరరూపవైరాగ్యదీప ।
నిత్యనిరాకారనిగమాంతసార*సత్యసదాచార చారువిచార ।
పరమాత్మపరమాప్త పరమకల్యాణ*పరమార్థసుజ్ఞాన పరమప్రవీణ ।
హృత్తాపసంహార హితగుణోద్ధార*దత్తయోగీంద్రశీతలదయాసాంద్ర
మన్ననచేశి సన్మతిచారదీశి*నన్నురక్షించిన నాపాలివేల్ప ।
నవనీతమరచేత నలువొందునటుల*భువిముముక్షులకు ప్రబోధమబ్బుటకు ।
నిరుపమానవిచార నిశ్చయక్రమము*సవరజూపట్టుమంజరిరచించెదను ।
నగుబాటుగాకుండ నాయుత్తరముకు*తగినవిజ్ఞానంబు దయశేయుమనుచు ।
ప్రార్థించిమద్గురు ప్రభుకృపవడసి*అర్థసంక్షేపవాక్యములచేనంత ।
అనుభవసిద్ధాంత మప్రయాసముగ*వినుపింతువినరయ్యవిశదంబుగాను ॥


* సానందోపాఖ్యానము *

సీ॥ ప్రజ్ఞాకళాప్రౌఢి ప్రతిభుజంగస్వామి । శాంతిలీలాగతిజగతిసాటి ।
సారస్వతఖ్యాతిసముడుశుక్రుండు । విధాతవేదాంతవిద్యానిరూఢి ।
పరిపూర్ణవైరాగ్య పటిమదీటుశుకుండు । సనకుండుసమతుసుజ్ఞానలీల ।
తులవశిష్టుండుశిష్టకలనాతపఃశక్తి । సరిగౌతముడుమహైశ్వర్యమహిమ ।
తే॥ సతతగౌరీమనోహరచరణకమల । సంగతజ్ఞానభక్తివిశ్వాసభాగ్య ।
గౌరవశ్రీలనుపమ మృకండుసూతి । పూర్ణచిత్తుని గుణములుబొగడతరమె ॥

సీ॥ మగనిశరీరంబు సగముశేయకయున్న । గట్టుపట్టినిజోడుబెట్టవచ్చు ।
తోడరినాథునిరొమ్ము ద్రొక్కినిల్వకయున్న । క్షీరాబ్ధిసుతనీడుసేయవచ్చు ।
పలుమారుప్రజనోట బడకూరకుండిన । భాషాసతినిసాటిబల్కవచ్చు ।
పతులపెక్కండ్రసంపాదింపకుండిన । భూమిదేవినిసాటిబూన్పవచ్చు ।
గీ॥ నివ్వధూమణినిటుజనులెల్లతనను । మహిమవినుతింపజెలగునమ్మధురవాణి
సైకతశ్రోణినీలభుజంగవేణి । వికసితాంబుజ పాణియవ్విప్రరాణి ॥

సీ॥ చానకన్నులసంచు మీనలీలలమించు*కనుబొమల్ మరునిశింగాణివంచు
లేమనిద్దపుమోము సోముగెల్వగనోపు*తళుకులేనగవు వెన్నెలలగీము ।
పడతిపెన్నెరిగుంపు భ్రమరపంక్తులనొంపు*పలుకులురాజిల్కపలుకునింపు ।
చెలికావిమోవికెం జిగురాకుగలయివి*కళుకుమైదీగ చెంగల్వతాపు ।
గీ॥ నాససంపగివిరులకు నాసగొల్పు*పలువరంగులముత్తెంబుపలుహారంగు ।
కర్ణయుగళంబు శ్రీలచేకొనతమీను*చెక్కులుకడానిజాళువా చెక్కులరయ ॥

గీ॥ యిట్టిసౌందర్యనిధియైనయింతివదన*తనుభజింపంగ వలసెనద్ధరణిసురుడు ।
చతురసంభోగవైభవ సరణిదనర*శైలసుతసేవనలరినశంభుడనగ ॥



* కందార్థము *

౮ * శివరామదీక్షితుల * శిష్యవరుండప్పయ్యమంత్రి * యతనిశిష్యుడీ*భువిపర
శురామవంశో * ద్భవసీతారాములతని * భక్తుండసుమిమ్మా * తద్బోధప్ర * యుక్తుండ
సుమిమ్మా*స్థవనీయులగుమీరు * త్సాహముతో యీగాథ * వినుండీ నేకందార్థములచే
వినిపింతు * భక్తుండసుమిమ్మా * తద్బోధప్ర*యుక్తుండసుమిమ్మా॥

* పరిపూర్ణబోధాష్టకం *

సీ॥ శ్రీరమాద్వైతుకా నారాయణుని పేర । వెలసినగ్రామంబువిడిదిగాను ।
జేకొన్న రామసుగుశివరామదీక్షితుల్ । రచియించినట్టియీయచలబోధ ।
నాయయ్య చేతకంబాలూరిఅప్పయ్య । మంత్రిదావినివచ్చియంతపరశు ।
రామసీతారామరత్నమునకు జెప్పె । నతడు నేనను భాగవతులకృష్ణ ।
గీ॥ భూసురుడు వేడ దెల్పెతద్బోధమీకు । విన్నవించెదవినితప్పులున్న దిద్ద ।
వలసినదియంతె సజ్జనవర్యులార । భద్రయశులారకరుణాసముద్రులారా॥ ౧॥

సీ॥ ఈసృష్టికన్నమున్నేకమైనిత్యమై । యాద్యంతశూన్యమైయమితమగుచు ।
యెరుగుటమరుచుటలేప్రొద్దులేనిదై ।ద్వంద్వత్రిపుటులనుదగులనిదయి।
నామరూపంబులెన్నటికిగైకొననిదై । వాఙ్మనోతీతమైవగపుమీరిపె ।
మెరుగనిదై శబ్దవిరహితాకాశమై । యిదియదియింతంతయట్టిదట్టి ।
గీ॥ దనుచు జెప్పంగరానిదై జననమరణ ।ములనుబొందనిదై వ్యోమమునకులోన।
బైటగలదై ప్రపంచకల్పనకుజొరని । దై వెలితిలేనియీవట్టిఅచలమందూ ॥౨॥

సీ॥ తనకుదానరుదెంచితనకుదాచను లేని । సంకల్పుడొకయరక్షణములోన ।
కోటిమూర్ఖలవి వెంచుకొనువారెవరు వేరె । తనువుతో జగముతో దగులుకోని ।
నానావిధములైననామరూపములతో । తననుతాగనుగొనితానెమురుసు ।
సాక్షీడురీతిని సకలప్రపంచంబు । సృజియించురక్షించుసృక్కణించు ।
గీ॥ రాకపుట్టుకతాలేకపోకచావు । లవియుమేలుకబల్నిద్రలగును మొదలు ।
లేనిసంకల్పమేతాను నేనుమేను । లగుచువర్తించుతనవంటిమగువనుగనీ ॥3॥

సీ॥ పెండ్ల్యాడినీవునా పెండ్లాము వేనునీ । మగడనంచనిక్కూడిమందిరములు ।
